
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
14 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :





## విద్యాసంస్థలన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలి

- విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి
- గురుకుల మహిళ డిగ్రీ కళాశాల సందర్శించిన మానవ హక్కుల వేదిక

వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) : గురుకుల ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటికీ శాశ్వత భవనాలను నిర్మించాలని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖమ్మం ప్రధాని రహదారి సమీపంలో ఉన్నటువంటి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలతో పాటు కళాశాల అధ్యాపకుల అభిప్రాయాలను కూడా సేకరించారు. ఈ క్రమంలో వారు పరిశీలించిన పలు విషయాలు వారి మాటల్లో ఈ విధంగా వివరించారు. ఆగస్టు 11 వ తేదీ అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వరంగల్ తూర్పు నీటమునిగిన సంఘటనను వార్తా పత్రికల ద్వారా తెలుసుకుని అదే విధంగా ఇటీవల కళాశాల నిర్వాహణలో భవన యజమానికి కళాశాల సిబ్బందికి మధ్య తలెత్తిన వివాదాన్ని గురించిన విషయంలో వాస్తవాల సేకరణ నిమిత్తం మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ, రాష్ట్ర బాధ్యులు సందర్శించారు. కళాశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడటం ద్వారా తెలియవచ్చిన వాస్తవాలు ఏమంటే... ఆగస్టు 11వ తేదీన కురిసిన భారీ వర్షం వలన కళాశాల భవనంలోని సెల్లార్లో గల డైనింగ్ హాల్ పూర్తిగా నీటమునిగింది. సెల్లార్లో గల పవర్ ప్యానెల్స్ కూడా పూర్తిగా నీట మునిగి మిగతా 11లో..

## తేనెటీగల పెంపకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- సింగరేణి సంస్థ మహిళలకు ఉపాధి కల్పించడం అభినందనీయం
- ఈ ప్రాంత అభివృద్ధికి సింగరేణి సంస్థ మరింత తోడ్పాటు అందించాలి
- భూపాలపల్లిని కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- భూపాలపల్లి అభివృద్ధికి సింగరేణి అండ ఉంటుంది : సింగరేణి సిఎండి బలరాం




జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): తేనెటీగల పెంపకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని గడ్డిగానిపల్లి గ్రామంలో తేనెటీగల పెంపకం పై శిక్షణ తీసుకున్న మహిళలకు శనివారం మంజూరునగర్ లోని ఇల్లందు క్లబ్ లో తేనెటీగల బాక్సుల పంపిణీ కార్యక్రమం జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ బలరాం, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు తేనెటీగల బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తేనెటీగల పెంపకంపై మహిళలకు శిక్షణనిచ్చి, వారికి ఉపాధి కల్పించి సింగరేణి సంస్థ అండగా నిలవడం హర్షనీయమన్నారు. తేనెటీగల పెంపకంతో ఈ ప్రాంతంలో తేనెను అందుబాటులో తీసుకురావచ్చు అని అన్నారు. మరికొంతమందికి సింగరేణి సంస్థ ఉపాధి కల్పించి ఆదుకోవాలని సూచించారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు. మహిళలకు ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో అనేక రకాల వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో అనేకమంది భూ నిర్వాసితులు ఉన్నారని, వారు సింగరేణి సంస్థకు సహకరించడం జరిగిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధితులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని చెప్పారు. స్థానికంగా సింగరేణి గనులు ఉన్నందున ఈ ప్రాంతంలో మైనింగ్ కాలేజీ తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే ఇక్కడ మెడికల్ కాలేజీ నెలకొల్పినప్పటికీ విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సుమారు 300 మంది వైద్య విద్యార్థులు ఇక్కడ ఉన్నారని, వారి సౌకర్యార్థం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మూడు బస్సులను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన భూపాలపల్లి ప్రాంత అభివృద్ధికి సింగరేణి సంస్థ మిగతా 11లో..

## మహిళలకు అండగా మంచిర్యాల షీ టీమ్స్

- మహిళ రక్షణ... మా ప్రధాన లక్ష్యం
- 81 మంది పోకిరీలను పట్టుకున్న షీ టీమ్స్
- మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ మీకు అండగా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించాలని డీసీపీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. మంచిర్యాల జిల్లాకేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో శనివారం షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసాసెంటర్ సిబ్బందితో సమీక్ష సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. డీసీపీ మాట్లాడుతూ... జిల్లాలో షీ టీమ్స్, ప్రధానంగా ఇదివరకే గుర్తించిన హాట్ స్పాట్స్ ప్రతీరోజు సందర్శించాలని సూచించారు. ఈవ్ టీజర్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలిపారు. స్కూళ్ళు, కళాశాలలు, జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళా యువతలో ఉండే హాస్టల్స్ మరియు ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలని తెలిపారు. పిల్లలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి వీడియోలు ప్రదర్శించడం లేదా సర్క్యులేట్ చేయడం నేరమని ఈ సెక్షన్ చెబుతోంది. పోక్సో చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం పిల్లలకు సంబంధించి అశ్లీల వీడియోలను స్టోర్ చేయడం లేదా కలిగి ఉండటం నేరం. ఈ చట్టాల ప్రకారం నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా.. లేదా జైలు శిక్ష, జరిమానా కలిపి విధించే అవకాశం ఉంది. చిన్నారులకు సంబంధించి పోర్న్, రేప్, సామూహిక అత్యాచారాల వీడియోలు ఇంటర్నెట్లో అప్లోడ్ చేయడం, డౌన్లోడ్ చేయడం, గూగుల్ డ్రైవ్లో స్టోర్ చేస్తే, వెంటనే మెయిల్ ఐడీ, ఐపీ అడ్రస్ గుర్తించేలా నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్(ఎన్సీమెక్) వద్ద వ్యవస్థ ఉంది. ఇది డార్క్ వెబ్ తోపాటు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పై సైబర్ పెట్రోలింగ్ చేస్తుంటుంది. ఈ సమీక్ష సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్చార్జ్ మహిళా ఎస్సై ఉషారాణి , హైమ, భరోసా సెంటర్ సిబ్బంది మరియు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.



## తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు పనులు ప్రారంభించకపోతే ఎమ్మెల్యేగా పోటీ చేయను

- పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు
- ఎమ్మెల్సీ దండే విఠల్

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 ( జనం సాక్షి) : తుంది హెట్టి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్సీ దండే విఠల్ తెలిపారు. ఒకవేళ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించక పోతే 2028 లో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయనని ఎమ్మెల్సీ తెలిపారు. శనివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్సీ దండే విట్టల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌటాల మండలంలోని గుండె పెట్, తాటి పెల్లి, బాలేపల్లి, ముత్తంపేట్, మొగఢ్ దగఢ్ గ్రామాల చెందిన పలువురు మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు ఎమ్మెల్సీ దండెవిటల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

# సింగరేణి యాజమాన్యం కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** సింగరేణి యాజమాన్యం కార్మికులకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకోవాలని ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ అన్నారు. మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సిహెచ్పీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సొంతింటి నిర్మాణ పథకం కోసం గతంలోనే కమిటి వేసిన ఇప్పటి వరకు యాజమాన్యం ఆ దిశగా అడుగులు వేయలేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు చెల్లించాలని, డిస్మిస్ అయిన కార్మికులకు మరో సారి అవకాశం కల్పించాలని అలాగే కార్మికుల సమస్యలను, హక్కులను కాపాడటానికి ఏఐటియుసి యూనియన్ సిద్ధంగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, వేణు గోపాల్, అబ్బాస్, శ్రీధర్ రావు, భాస్కర్, శ్రీనివాస్, గోవర్ధన్, మల్లమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

# కాటారంలో పరామర్శించిన తోట జనార్ధన్



**కాటారం సెప్టెంబర్ 13(జనంసాక్షి):** కాటారం గ్రామ పంచాయతీలోని అంగడి బజార్ కు చెందిన తాళ్లపల్లి రవిశంకర్ కు తీవ్రజ్వరం ,వాంతులతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స పొందుతుండగావారిని పరమర్శించిన కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ పరామర్శించారు .చిదినేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, చింతకాని మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి ఆయన వెంట కుమ్మరిసంఘం మండల అధ్యక్షుడు చెన్నూరి అశోక్, పాల్గొన్నారు.

# అర్చక ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి



**పాలకుర్తి సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** తెలంగాణ అర్చక ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వి. ఆర్ శర్మ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో నూతన ఇంచార్జి కమీషనర్ సీనియర్ ఐఏఎస్ అధికారిని శైలజ రామయ్యర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిఆర్ శర్మ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదా య శాఖ లో పని చేస్తున్న అర్చక ఉద్యోగుల కు పెన్షన్ మరియు హెల్త్ కార్డు ఇవ్వాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని విన్నవించినట్లు ఆయన తెలిపారు. అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, భక్తులకు దేవాదాయ శాఖ నుండి మరిన్నీ సేవలు అందుబాటులోకి తీసుకు వస్తామని కమీషనర్ శైలజ రామయ్యర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# వికాస్ పాఠశాలలో ఫ్లవర్స్ డే వేడుకలు

**తొర్రూరు, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శనివారం ఫ్లవర్స్ డే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల, రంగు రంగుల పూలను తీసుకొని వచ్చి వాటిని అలంకరించి వాటి పేర్లను తెలుసుకొని, ఆ పూల యొక్క అందాన్ని ఆలంకరించారు. అనంతరం వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఫ్లవర్స్ డే వల్ల విద్యార్థులకు ఆహ్లాదంతో పాటు విద్య కూడా అందుతుందని, పూలు మన జీవన విధానంలో భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెవి రెడ్డి, ప్రిన్సిపల్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# గిరిజన ఆశ్రమ పాఠశాలల,హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- 2వ,రోజు నిరహార దీక్షాలో పాల్గొన్న డైలీ వర్కర్స్
- ముఖ్య అతిధిగా జెఏసీ కన్వీనర్ కల్తీ నాగేశ్వర్ రావు



**గూడూరు,సెప్టెంబర్ 13(జనంసాక్షి):** తమ సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజులుగా నిరాహార దీక్షలు సితానగరం ఆశ్రమ పాఠశాలలో సోమవారం 2వ, రోజు దిక్షను సందర్శించిన సంఘీభావం తెలిపిన జెఏసీ కన్వీనర్ కల్తీ నాగేశ్వర్ రావు.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో,హాస్టల్ లలో,డైలీ వేజ్ కాంటినెంట్ పార్ట్ టైం వర్కర్లుగా గత 30 సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు.కానీ ఇప్పుడు 2021 నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 ప్రకారం. వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు ఇచ్చారు.దీని ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయి.కావున జీవో నెంబర్ 64 ను అమలు నిలిపివేయాలని,ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని,212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని,పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరర్లకు తగు ఆదేశాలు ఇవ్వాలని,గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని,కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని అన్నారు.పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకి పూర్తి వేతనం చెల్లించాలని, మరణించిన కార్మికులకు కుటుంబ సభ్యులను డైలీ వేజ్ వర్కర్లుగా నియమించాలని, విద్యార్థులతోపాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం మరియు ఐడి కార్డు ఇవ్వాలని,ప్రతి వర్కర్ కి 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పతి వర్కర్ కి ఐదు లక్షలు ఇవ్వాలని,చనిపోతే మట్టి ఖర్చుల కింద 50 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని,లేకపోతే రేపు రాబోయే కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న వర్కర్లందర్నీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్వతమ్మ, సారయ్య,సదయ్య,శాంత, వీరాస్వామి, శేఖర్, జయ,అగ్రేం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో ఘనంగా మాక్ ఎలక్షన్స్




**నర్సంపేట. సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మాక్ ఎలక్షన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యార్థుల్లో రేపటి భవిష్యత్తు కోసం తమ నాయకులను తామే ఎన్నుకోవడం జరుగుతుందని, అలా ఈ పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలుకి మార్గదర్శకం అవుతాయని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.రాజేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఐకమత్యం,సామర్థ్యం, క్రమశిక్షణ తెలి వితేటలు వృద్ధి చెందడానికి ఈ ఎలక్షన్స్ ఎంత గానో ఉపయోగపడతాయని అందుకే ఈ ఎలక్షన్స్ ప్రజా ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో అదేవిధ ంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు సమర్థ వంతమైన నాయకుల ను ఎన్నుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. దాన్ని నిర్దేశంగా తీసు కున్న విద్యార్థులు స్కూల్ ఎలక్షన్లో స్కూల్ హెడ్ బా య్ ,హెడ్ గర్ల్ ను హౌస్ వైఫ్ కేప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ను ఎన్ని కల ద్వారా ఎన్నుకోవడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు గీతాంజలి పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులకు ఏ విధంగా ఓట్లు వేయాలో నెమ్మదిగా వివరిస్తూ వారిని ఓట్లు వేయడంలో ప్రోత్సహించారు. ఎన్నికల్లో గెలుపొం దిన విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు తమ విధి నిర్వహణలో ఎంతో ఉన్నతంగా ఆలోచించి నిర్ణ యాలు తెలిపారు ఈ కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రులు సంఖ్య లో పాల్గొని విజయవంతం చేశారు.

# క్లాస్మేంట్ మిత్రులకు ఆర్థిక సహాయ అందజేసిన చిన్ననాటి మిత్రులు

- 1991-1992,10వ,తరగతి బ్యాచ్ క్లాస్మేంట్ మిత్రులు
- ఇద్దరికీ 100000రూపాయలు ఆర్థిక సహాయం

**గూడూరు,సెప్టెంబర్ 13(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందిన సొప్పరి రమేష్ ,ఎండి యాకూబ్ పాషా,(లడ్డు పాషా) కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన చిన్ననాటి మిత్రులు.ముందుగా వారి మృతి పట్ల మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. గూడూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చిన్నప్పటినుండి చదువుకున్న 1991-92.10వ, తరగతి బ్యాచ్ మిత్రులు,బాల్య స్నేహితులు అందరూ కలిసి రెండు కుటుంబాలకు 50000 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాలకు భరోసా కల్పించి,అన్ని విధాలుగా వారికీ చేదోడు వాదోడుగా ఉంటామని స్నేహితులు అందరూ ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ జెడ్పిటిసి ఎండి ఖాసిం,కొనకంచి నాగమల్లేశ్వరరావు,నేరెళ్ల వేమన,కోరే పాపయ్య,నూకల ఉపేందర్,బత్తుల లక్ష్మణ్,మండల శ్రీనివాస్, చల్వారి శ్రీశైలం,చెన్న బోయిన లక్ష్మణ్,ఈసం రమేష్,చుంచా బాలయ్య,సదువాల వీరస్వామి,పింగిలి సాయిరెడ్డి, ఓరుగంటి విజయకుమార్,సిహెచ్ దాసు,బేతం లక్ష్మీనారాయణ,పొడి శెట్టి సురేష్, జనగాం రమేష్,జి. సత్యం యాకుబలి,దొడ్డ రమేష,మాలోత్ రెడ్యా పాల్గొన్నా రు.



# ఆర్కేపీ ఏరియా ఆస్పత్రి పరిశీలన



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 13(జనంసాక్షి): మందమర్రి ఏరియా ఆర్కేపీ సింగరేణి ఏరియా హాస్పిటల్ను జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్లోని పలు వార్డులను పరిశీలించి, రోగులతో మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి మెరుగైన వైద్యం అందేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోగులకు అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా హాస్పి టల్ డి.వై.సీ.ఎం.వో డాక్టర్ మధు, సివిల్ ఎస్.ఇ రాము, హాస్పిటల్ సంక్షేమ అధికారి మదర్ సాహెబ్, మెట్రిన్ పుష్పతో ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

- తెలంగాణ కంట్రోల్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13, (జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని తెలంగాణ కంట్రోల్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 ఇంక్లైన్ రడగంబాల బస్తీలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వార్షికోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం పునరంకితం కావలసిన బాధ్యతను కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాలపై ఉందని అన్నారు. మరింత దృఢ సంకల్పంతో పోరాడాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు తక్షణమే జరపాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా క్రిమినల్ నాన్ ఉల్లంఘిస్తూ ఏకపక్షంగా బూటకపు ఎదురుకాల్పుల పేరుతో జరుగుతున్న నరమేధాన్ని తక్షణమే ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ప్రాపంచిక కార్మిక వర్గ దృక్పథం అర్థం చేసుకొని నరేంద్ర మోడీ నరహంతక పాలన వ్యతిరేకిస్తూ, భారత రాజ్యాంగాన్ని మార్చాలనే పట్టులతో హిందూ రాజ్యాన్ని స్థాపించాలని జరుగుతున్న తెర వెనక జరుగుతున్న



నాటకాలను, హిందూ పాసింజంని ఓడించాలంటే దేశంలో ఉన్న అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. మావోయిస్టు పార్టీ కూడా ప్రజాస్వామిక పోరాటాలకు కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య, పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి తెలంగాణ రైతన్న సాయుధ పోరాట యోధులకు నివాళులు అర్పించారు. వారు ప్రసంగిస్తూ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పోరాటాలకు కమ్యూనిస్టులు సంసిద్ధం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యవర్గ సభ్యులు బొంకూరి రామ్ చందర్, శనిగారపు రాజేందర్, బికేయంయు జిల్లా కార్యదర్శి డిసి మాణిక్యం, పట్టణ పార్టీ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, సిపిఐ ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు జూపాక కొమురయ్య, పట్టణ పార్టీ కార్యవర్గ సభ్యుడు రత్నం రాజం, కే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల తండా నుంచి మలేషియాకు

- అశోక్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మారుమూల తండా నుంచి మలేషియాకు వెళ్తున్న గుగులోతు అశోక్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అజీజ్ ఖాన్ అన్నారు. శనివారం హనుమకొండ జేఎన్ఎస్ లో జిల్లా క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు వెళుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీజ్ ఖాన్ హాజరై మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మారుమూల తండ రతి రాం తండా జన్మించిన అశోక్ కుమార్ రెజ్లింగ్ క్రీడ కోచ్ గా అంతర్జాతీయ స్థాయికి ఎదగారని గుర్తు చేశారు. అలాగే క్రీడలో అత్యున్న స్థాయి వరంగల్ నిట్ నుంచి ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ దగ్గర పీహెచ్ డీ చేయడం అభినందనీయమన్నారు. ఈ క్రమంలోనే మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు వెళ్తున్నారని చెప్పారు. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో క్రీడా స్టేడియాలు అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు. ఎంత ఎత్తు ఎదిగితే అంత ఒదిగి ఉండే గుణం అశోక్ కుమార్ దని హర్షం వ్యక్తం చేశారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ హనుమకొండ డివైఎస్ఓ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్ కు వెళ్లడం ఆనందదాయకమన్నారు. అశోక్




సారథ్యంలో జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో దూసుకుపోతున్నారని అభినందించారు. రెజ్లింగ్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ అశోక్ కుమార్ రెజ్లింగ్ క్రీడా వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన ఎక్కడ పని చేసిన ఆ జిల్లా రెజ్లింగ్ లో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దారని అభినందించారు. అనంతరం వివిధ క్రీడా సంఘాలు, కోచ్ లు అశోక్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లిల్లీ ఫ్రాన్సిస్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రాజలింగం, వివిధ క్రీడా అసోసియేషన్ల సభ్యులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

– బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు

**బచ్చన్నపేట సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని బిజెపి జనగామ జిల్లా కార్యదర్శి కాసెట్టిపండు అన్నారు. శనివారం మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవ పక్షం కార్యక్రమానికి కార్యశాల సన్నహ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాండు హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో,గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలి అని అన్నారు. అలాగే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రోజున అలగే, నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులకు వరి కి ఇస్తానన్న



బోనస్ ఇవ్వలేదు, రుణమాఫీ అందరి రైతులకు కాలేదు, యూరియా లభించక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రెడ్డి అభ్యర్థి ని నిలబెట్టినవారు తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ ఏర్పాటు చేస్తానంటే నమ్ముతారా అని, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్ మండల ఉపాధ్యక్షులు చక్రపాణి, రమేష్, బీజేవైఎం జిల్ల ఉపాధ్యక్షులు గణేష్, సినయర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, బేజాడి సిద్ధులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటాన్ని వక్రీకరించొద్దు

మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి



**పాలకుర్తి, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** భూమి కోసం, భుక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతోన్మాదులు వకీక రిస్తున్నారని, సీపీఐ జనగాం జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సి,హెచ్ రాజారెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని ఈ నెల 17న నిర్వహించ నున్న రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని పాలకుర్తిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటం సువర్ణా క్షరాలతో లిఖించబడిందని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, 4 వేల మందికి పైగా ప్రాణాలను త్యాగం చేస్తే కొంత మంది కేవలం హిందు, ముస్లింల మధ్య జరిగిన పోరాటమని వక్రీకరిం చడం మానుకోవాలని హితవు పలికారు. రైతాంగ పోరాటం భవిష్యత్ తరాలకు తెలిసేలా సీపీఐ ఆధ్వర్యంలో వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనగాం ప్రాంతం మొత్తం నిజాం నిరంకుశ పాలకుల చేతిలో నలిగిపోయిందని అన్నారు. విస్నూరు దేశముఖ్ రాపాక రాంచంద్రారెడ్డి ఆగడాలను కమ్యూనిస్టుల నాయకుల అండతో చాకలి ఐలమ్మ పోరాటం మరువలేనిదని గుర్తు చేశారు. దొడ్డి కొంరయ్య, షేక్బంధగీ లాంటి వీరులు రజాకార్లను తరిమికొట్టిన గడ్డపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరపుకోవడం భావి తరాలకు గుర్తు చేసేందుకేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సొప్పరి సోమన్న, కావటి యాదగిరి, మల్లేశం తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరంలో అడిషనల్ కలెక్టర్ పూజలు



**కాళేశ్వరం , సెప్టెంబర్ 14 , (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అర్చకులు, సిబ్బంది ఆయనకు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్ మహేష్ స్వామివారి వస్త్రాలతో సన్మానించిన అనంతరం అర్చక స్వాములు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

# ఎస్సి హాస్టల్ పరిశీలించిన డిడి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సి బాలుర వసతి గృహాన్ని శనివారం మంచిర్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్ దుర్గాప్రసాద్ పరిశీలించారు. విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాలను కళాశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వసతి గృహంలో విద్యార్థులు, పోషకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ కాలాన్ని వృథా చేయకుండా విద్యా సంబంధిత విషయాలపై దృష్టి పెట్టాలని కోరారు. క్రమశిక్షణతో, నిరంతర పరిశ్రమతో ముందుకు సాగాలని కోరారు. ఇందుకోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, వసతి గృహ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి దురలవాట్లు అలవర్చుకోవద్దని, సెల్ ఫోన్ తో సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు.



## యువకులు రాజకీయంగా ముందుకు రావాలి

### గ్రామాల అభివృద్ధి జరగాలి రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట్ సెప్టెంబర్ 13 ( జనం సాక్షి)** నర్సంపేట మండలంలోని ,ఇప్పల్ తండాకి చెందిన యువకులు బానోత్ సాగర్,బానోత్ నూతన్,ధరావత్ అనిల్,పితావత్ సునీల్,అజ్మీరా రాజుకుమార్,జాటోత్ నవీన్,ధరావత్ అఖిల్,ధరావత్ జగన్,బానోత్ లోకేష్,ధరావత్ సంజు, జాటోత్ సుమన్,బానోత్ ఈశ్వర్ . మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము, సొనబోయిన సిద్దు ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్. అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఃఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి దేశంలో సాధిస్తున్న పురోగతి ,జాతీయవాద సిద్ధాంతం నచ్చి,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై,పేద బడుగు-బలహీన వర్గాల కోసం అయన చేస్తున్న సేవను, తెలంగాణ రాష్ట్రంలో మోదీ పై, బిజెపి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను గుర్తించి పార్టీలోకి విచ్చేస్తున్నారు. అన్నారు .తెలంగాణలోని గ్రామ పంచాయితీలకు,ఎంపీటీసీ, జడ్పిటీసీలకు ఎన్నికలు నిర్వహిం చకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది,ఓడిపోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తుంది.కానీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా,ఎదుర్కోవడానికి బిజెపి సిద్ధంగా ఉందని ,యువకులను రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు బిజేవైఎం, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల . తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించకుంటేనే స్ట్రక్చర్ కమిటీ సమావేశం బహిష్కరించాం

### ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



**భూపాలపల్లి, సెప్టెంబర్ 13 (జనం సాక్షి ):**సింగరేణిలో నూతన గనులు రాకుంటే సింగరేణి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ఇంతకుముందు జరిగిన స్ట్రక్చర్ మీటింగులో జరిగిన ఒప్పందాలను పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, అందుకోసమే హైదరాబాదులో సీఎండి స్థాయిలో స్ట్రక్చర్ కమిటీ ను బహిష్కరించడం జరిగిందని తెలిపారు.గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డైరెక్టర్ పా, ఒకసారి సంస్థ సి.ఎం.డితో తో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుందని అన్నారు. సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తుందన్నారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధా నాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు.మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ఎప్పటిలాగే యధావిధంగా మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు.వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు.డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని అన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి మానుకొని స్ట్రక్చర్ మీటింగులో అంగీకరించిన హామీలకు సర్క్యులర్ జారీ చేసి సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేయడానికైనా వెనుకాడేది లేదని రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, ప్రైవేట్ కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, నాయకులు దేవా, గణేష్, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే అత్యుత్తమ మార్గం



### జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13(జనం సాక్షి):** ప్రశాంతమైన జీవన విధానానికి రాజీమార్గమే అత్యుత్తమ మార్గం అని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ను న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భార్య భర్తల మధ్య వచ్చే తగాదాల వల్ల ఎన్నో రకాల కేసులు నమోదయితున్నాయని అన్నారు. వరకట్నం కేసు, గృహ హింస కేసు, హిందూ వివాహ చట్టం ప్రకారం కేసు, జీవన భృతి కేసు తదితరాలు నమోదవుతున్నాయని వీటన్నిటికీ భార్యాభర్తల మధ్య సుహృద్భావమే పరిష్కారమని అన్నారు. ఒక కేసులో రాజీ పడినట్లయితే మిగతా అన్ని కేసులు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. పూర్వకాలంలో రోడ్డు ప్రమాదాల కేసులు తక్కువగా నమోదయ్యేవని కానీ, ప్రస్తుత పరిస్థితులలో రోడ్డు ప్రమాద కేసులు సర్వసాధారణంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకున్నట్లయితే కక్షిదారుల విలువైన సమయము మరియు డబ్బు కూడా ఆదా అవుతుందని అన్నారు. కోర్టులలో కేసులు తీర్పు అయినట్లయితే వాటిపై అప్పీలుకు వెళ్లే అవకాశం ఉంటుందని కానీ, లోక్ అదాలత్ అవార్డుపై అప్పీలు ఉండదని ఇది సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని న్యాయమూర్తి వివరించారు. జాతీయ లోక్ అదాలత్ కు సహకరిస్తున్న న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బందికి న్యాయమూర్తి అభినందనలు తెలియజేశారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. శాలిని మాట్లాడుతూ లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు తక్కువ సమయంలో అంతిమమైన పరిష్కారం లభిస్తుందని కావున అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ పడినట్లయితే అంతకుముందు ఆ కేసులో ఏవైనా కోర్టు ఫీజు చెల్లించినట్లయితే దానిని తిరిగి పొందవచ్చు అని ఆమె తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఏ. ప్రేమ్ చందర్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్ అర్వపల్లి, న్యాయవాదులు, భారతీయ స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ బ్యాంకులు, కెనరా బ్యాంక్ అధికారులు, భారత్ సంచార్ నిఘం లిమిటెడ్, మరియు ఇతర బ్యాంక్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు. అనంతరం తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకొని కలిసి ఉంటున్న ార్యాభర్తలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందించి వారికి మొక్కను బహుకరించారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



**తొర్రూరు , సెప్టెంబర్ 13 ( జనం సాక్షి )**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ లక్ష్మీనరసింహారావులు అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం రాత్రి స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ఫీల్డ్, గిఫ్ట్, పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు మన జీవితంలో వెలుగులు నింపే దీపస్తంభం లాంటివారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి గురువులకు ఉందన్నారు.గురు దేవో భవ అని మన సంస్కృతి చెబుతుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జిఎల్టి కోఆర్డినేటర్ శారద, కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, రీజినల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,తమ్మి రమేష్, రమణారెడ్డి, పెరుమాండ్ల రమేష్, డాక్టర్ యాదగిరి రెడ్డి, తమ్మెర వీరభద్ర రావు, మాదారపు వేణుగోపాల్, డాక్టర్ సునీల్, మచ్చ సురేష్, మచ్చ సోమయ్య, నగేష్, చక్రపాణి, సుధాకర్, పాండు, మున్నూరు కోటయ్య, ఎడ్ల వెంకట్ రెడ్డి, గంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



**పరకాల, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):**పరకాల నియోజకవర్గం పరకాల మండలం వెంకటాపుర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి సిలువేరు మొగిలి, హైబోత్ పల్లి గ్రామానికి చెందిన నిగ్గుల బాధ్రయ్య కుమార్తె రూప లు ఇటీవల మర ణిం చాగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందచేసిన పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు.ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి,దయ్యాల దేవరాజ్, ఎం.బాబు యాదవ్, ముస్కె సంతోష్,మండల నాయ కులు జి.నర్సయ్య, ఎం.సంతోష్ రావు, ఎస్.మహేష్, కాసిగొని లింగయ్య, బూత్ అధ్యక్షులు ముస్కె భగత్, ఏ. సురేష్,మహేందర్ రెడ్డి, బిక్షపతి, సీనియర్నా యకులు పి.లింగ రావు రఘుపతిరావు, రాజు, తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్ విద్యార్థికి కరెంట్ షాక్ పరామర్శించిన రాజకీయ, విద్యార్థి నాయకులు



భూపాలపల్లి, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):ఎస్టి హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థి భూష రాజుకు కరెంట్ షాక్ గురి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో చేరిక ఈ విషయం తెలుసుకున్న ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ , ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ హుటాహుటిన వంద పడకల ఆసుపత్రికి చేరుకొని గాయపడ్డ విద్యార్థి రాజన్న పరామర్శించారు గొల్ల బుద్ధారం ఎస్టి హాస్టల్లో వార్డెన్ రాంగోపాల్ రెడ్డి విద్యార్థులను చెట్టు ఎక్కి కొమ్మలు కొట్టాలని చెప్పగా వారు కొమ్మలు కొడుతుండగా ఇద్దరి విద్యార్థులు విద్యుత్ షాక్ కు గురయ్యారు. ఈ ప్రమాదం లో 9వ తరగతి చదువుతున్న రాజేందర్ విద్యార్థికి గాయాలు కాగా బాలుడిని జిల్లా కేంద్రంలోని ప్రధాన అస్పత్రికి (వంద పడకలు ) ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులచే పనులు చేపించి న వార్డెన్ రాంగోపాల్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి అదేవిధంగా భూపాలపల్లి జిల్లాలో అనేక రకాల సంఘటనలు జరిగిన స్పందించడం లేదు అధికారులు కస్తూర్బా గాంధీ పాఠశాల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాలపల్లి సోషల్ వెల్ఫేర్ స్కూల్ చిట్యాల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల భూపాలపల్లి గొల్ల బుద్ధారం హాస్టల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి ఇలాంటి కార్యక్రమాలు జరిగినప్పుడు స్థానిక ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు తూ తూ మంత్రంగా చర్యలు తీసుకున్నట్టు సందర్శనలు చేసుకుంటూ తిరుగుతున్నారు కానీ విద్యార్థులకు శాశ్వత ంగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవడం లేదు ఒక స్పష్టమైన ప్రణాళిక లేదు పేద విద్యార్థులంటే లెక్కలేద అని ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నాయకులు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు కిరణ్ రాజేందర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు,మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తా



చిట్యాల సెప్టెంబరు13( జనంసాక్షి) గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.శనివారం మండలం లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించి సుమారు రూ.903 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో గ్రావెల్ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఒడితల గ్రామంలో ఒడితల నుండి మొరంచవాగు వరకు రూ.50 లక్షలు,ఆర్ అండ్ బీ రోడ్డు ఒడితల నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు రూ.50 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, జడల్ పేట గ్రామంలో జడల్ పేట నుండి పాసిగడ్డ తండా వరకు రూ.162 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, రామచంద్రాపూర్ గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, పంచాయతీ రాజ్ రోడ్డు గుంటూరుపల్లి నుండి చిట్యాల రోడ్డు వరకు రూ.144 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, చింతకుంటరామయ్యపల్లి గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.100 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నైన్ పాక గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. నాపాక దేవాలయం నుండి మామిడితోట వరకు రూ.40 లక్షలు, ఎస్సీ కాలనీ నుండి మొరంచ బ్రిడ్జి వరకు రూ.20 లక్షలు, చెంచుకాలనీ నుండి పాశిగడ్డ తండా వరకు రూ.207 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నాపాక సర్వతోభద్ర ఆలయంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. అనంతరం రూ.100 లక్షలతో ఆలయంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు .నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో జయశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఎంపీ ఓ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, పులి తిరుపతిరెడ్డి, కామిడి రత్నాకర్ రెడ్డి,దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, మూల శంకర్ గౌడ్ , పువ్వాటి వెంకటేశ్వర్లు, గడ్డం కొమురయ్య, దొబ్బేట అనిల్ కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్,పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యపూర్ గ్రామంలో వైద్య శిబిరం



భీమదేవరపల్లి సెప్టెంబర్:13(జనం సాక్షి) గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరానికి ప్రజలు విస్తృతంగా హాజరయ్యారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి మలేరియా,డెంగీ పరీక్షలు చేసి తగిన మందులు అందజేశారు.ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యధికారి డా.రూబిన మాట్లాడుతూజిగ్రామ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని,నిల్వ నీరు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. శుభ్రమైన నీరు తాగడం,ఇంట్లో వండిన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని అవగాహన కల్పించారు.డెంగీ దోమ కాటుతో వచ్చే వ్యాధులు ప్రమాదకరమని,కాబట్టి దోమల నుండి రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని వైద్యులు వివరించారు. ఈ శిబిరంలో డాక్టర్ రహమాన్,డాక్టర్ రుబీనా,సూపర్వైజర్ మోహన్,ఎన్ఎం రఫత్, ఆశా కార్మికులు లక్ష్మి, భాగ్య పాల్గొని సేవలు అందించారు.

## సేవా పక్షోత్సవాలు జయప్రదం చేయాలి



తొర్రూరు, సెప్టెంబర్ 13 (జనం సాక్షి )ఈరోజు తొర్రూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో సేవా పక్షం మండల కార్యశాలనిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ విచ్చేసి ప్రసంగించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, శ్రీ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా పక్షం రోజుల పాటు మండల , బూత్ స్థాయిలో కార్యక్రమాలు విధిగా నిర్వహించాలి అని తెలిపారు.రక్త దాన శిబిరాలు, యువతీ యువకులకు 2కే రన్, మహిళా మోర్చా ఆధ్వర్యంలో వ్యాసరచన,చిత్ర లేఖన పోటీలు,స్వచ్ఛ భారత్,మొక్కలు నాటుట వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకమై బీజేపీ పార్టీ పటిష్టత కోసం నిస్వార్థంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల సేవా పక్షం కో కన్వీనర్ లు తాడిశెట్టి నవీన్ , బండి శీను, సీనియర్ నాయకులు గుండా సురేష్, విష్ణువర్ధన్ చారి ,మండల ప్రధానకార్యదర్శిలు కొండ యాకన్న గౌడ్,గూగులోత్ భాస్కర్ నాయక్, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## విమోచనా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### బిజెపి రాష్ట్ర నాయకుడు రామ్మోహన్ రెడ్డి



పాలకుర్తి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) ఈ నెల 17న తెలంగాణ విమోచనా దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం పురస్కరించుకొని పక్షం రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని. ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని అన్నారు. ఈ నెల 17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాల్లో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, మండల అధ్యక్షుడు మారం రవికుమార్, వేల్పుల పెనుగొండ సోమేశ్వర్. ఈర్ల రాజు, పబ్బ అశోక్, నవీన్. తదితరులు ఉన్నారు.

## రెస్క్యూ సభ్యులను అభినందించిన జిఎం

శ్రీరాంపూర్(జనంసాక్షి): జోనల్ మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్లో బహుమతులు సాధించిన ఏరియా సింగరేణి రెస్క్యూ సభ్యులను జిఎం శ్రీనివాస్ అభినందించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు రెస్క్యూ పోటీలలో ఆపరేటర్స్ టెస్టింగ్లో మొదటి బహుమతి,బెస్ట్ డ్రిల్ పరేడ్ లో మొదటి బహుమతి,ఓవరాల్ కాంపిటీషన్లో మూడో బహుమతి పొందడం అభినందించదగిన విషయమని అన్నారు.2025 నవంబర్ లో వెస్టన్ కోల్ లిమిటెడ్ నాగపూర్ లో జరిగే ఆలిండియా మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్ శ్రీరాంపూర్ ఏరియా నుండి పాల్గొనే జి శంకర్ (ఓవర్మెన్ %IK 1A%),ఆర్ సురేష్ (జనరల్ అసిస్టెంట్ %IK 1A%)లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎన్ సత్యనారాయణ,ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్,ఆర్కే 5గని ఏజెంట్ శ్రీధర్,ఇన్చార్జి క్వాలిటీ కే వెంకటేశ్వర్ రెడ్డి,రెస్క్యూ ఇన్చార్ట్ ఏ రామ్మోహన్,టీం సభ్యులు కె అజయ్, టి.మనోహర్,శుభం మండల్,జే వెంకటేష్,విహారి తదితరులు పాల్గొన్నారు.



# సారంగాపూర్ నూతన తహశీల్దార్

## సంధ్యారాణి బాధ్యతలు స్వీకరణ




**సారంగాపూర్,సెప్టెంబర్ 13(జనంసాక్షి):** సారంగాపూర్ మండలం నూతన తహసీల్దార్‌గా సంధ్య రాణి మేడం శనివారం రోజు బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో పలువురు తహసిల్దార్లను కలెక్టర్ చేయగా వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తాసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యక్తి కనబడుట లేదు



**సారంగాపూర్,సెప్టెంబర్ 13(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా భైంసా మండలం మహాగాం గ్రామానికి చెందిన ఈ ఫోటో లో ఉన్న వ్యక్తి పేరు పవర్ రాజు తండ్రి డిగాంబర్ (వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అతను గత రెండు రోజుల నుండి కనప డుట లేదు అని ఆచూకీ తెలిసినవారు బంధువుల నెంబర్‌కి 9347101646 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# స్వాగత తోరణానికి అడ్డు ఉన్న

## విద్యుత్ లైన్లు తొలగింపు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి కొడవటూరు కమాన్ వద్ద నిర్మించబోతున్న స్వాగత తోరణానికి విద్యుత్ లైన్లు అడ్డుగా ఉండటం వల్ల నిర్మాణానికి ఇబ్బంది ఉండడం గమనించి సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర్ ముసిని రాజును సహాయం కోరగా ముసిని రాజు తన సొంత ఖర్చులతో స్వాగత తోరణానికి అడ్డువస్తున్న విద్యుత్ లైన్లను మరొక చోటికి మార్చడం జరిగింది. తన సొంత ఖర్చులతో ముసిని రాజు విద్యుత్ లైన్ లో మార్చడం జరిగింది. ఈ సందర్భంగా గంగం సతీష్ రెడ్డి మాట్లాడుతూ ముసిని రాజుకు సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని స్వాగతం తోరణానికి సహకరించిన వారికి కృతజ్ఞత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, దేవస్థానం సిబ్బంది లక్ష్మీకాంతరెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర్ ముసిని భాను సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోనేరు ఆత్మీయ సభను విజయవంతం చేయండి

**పెంచికల్ పేట్ సెప్టెంబర్, 13,(జనంసాక్షి):** ఈనెల 28, వ తేదీన కాఘజ్ నగర్ వినయ్ గార్డెన్‌లో జరిగే,. కోనేరు అభిమానుల ఆత్మీయ సమ్మేళన సభకు, కోనేరు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో రావాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ సర్పంచ్ లు, ఉపాసి. సంజీవ్, జాజిమొగ్గా. శ్రీనివాస్ పాలే. సుధాకర్, దుర్గం. రాజన్న, నాయకులు, చౌదరి. తిరుపతి, సయ్యద్, సజీద్, ఎస్. కే. బాబా, బండి. వెంకట చలం, చౌదరి. బందన్నా, రాచకొండ. రమేష్, నాగనూరి. శ్రీనివాస్, పొట్టే. సత్యనారాయణ, పాలే. మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రవాగు పరిసరాల్లో కూలిన చెట్లు తొలగింపు

- ఎర్రవాగు పరిసరాలను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు



**మంగపేట సెప్టెంబర్ 13(జనంసాక్షి):** మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలోగల ఎర్రవాగులో సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెట్లు కూలిపోయిన విషయం తెలిసిందే. ఎర్ర వాగులో కూలిన చెట్లు అడ్డుపడడంతో శనివారం వాటిని తొలగించారు. ఎర్ర వాగు సమీపంలో చెట్లను తొలగిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశాల మేరకు కమలాపురం గ్రామంలో ఎర్రవాగు చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. మండలంలో 20 సెంటీమీటర్ల మేర భారీ వర్షపాతం కురిసిందని దీంతో కమలాపురంలోని ఎర్రవాగు పరిసరాల్లో ఉన్న ఇందిరా కాలనీ, భగత్ సింగ్ కాలనీలో వరద నీరు వచ్చి సుమారు 100 కుటుంబాలు నిరాశ్రయులుగా మారారని వారు తెలిపారు. ఎర్ర వాగులో పెద్ద ఎత్తున చెట్లు, చెత్త చెదారం ఉండడంతో వర్ష బీభత్సానికి వరద నీరు కాస్త పలు కాలనీలలో చేరి ఇండ్లను ముంచేత్తాయి. మళ్లీ భారీ వర్షాలు వచ్చిన ఇలాంటి విపత్తులు ఏర్పడి నష్టం వాటిల్లకుండా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి అధికారులతో అంచనాలను ఏర్పాటు చేసి ఎర్ర వాగులో పెరిగిన చెట్లు, చెత్త శుభ్రం చేసే విధంగా చర్యలు చేపట్టడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి కొల శివ, పత్తిపాక రాము తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సొంత ఇంటి స్థలం ఇంటి నిర్మాణం పై అభిప్రాయ సేకరణ

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేట రాజయ్య



**భూపాలపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత రెండు రోజులపాటు బ్యాలెట్ ఓటింగ్ ద్వారా కార్మికుల అభిప్రాయాల సేకరణ చేపట్టారు. ఈ మేరకు శనివారం స్థానిక శ్రామిక భవనంలో విలేకర్ల సమక్షంలో బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పెట్టారు. ఈనెల 11, 12 తేదీలలో నిర్వహించిన ఓటింగ్ లో సొంతింటి కల నెరవేర్చాలని 3000 మంది కార్మికులు పాల్గొని వారి అభిప్రాయాన్ని బ్యాలెట్ పత్రంపై తెలియజేశారు. 21 మంది సొంతిల్లు, క్వార్టర్ కావాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు బంధు సాయిలు మాట్లాడుతూ... 40 వేల మంది సింగరేణి కార్మికుల శ్రమ ఫలితంగా వేలకోట్ల రూపాయల లాభాల్లో సింగరేణి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్లు డివిడెంట్ రూపంలో సింగరేణి చెల్లిస్తూ ఉన్నదనీ, ఇంత శ్రమ చేస్తున్న సింగరేణి కార్మికులకు మాత్రం సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమన్నారు. సింగరేణి వ్యాప్తంగా 18 వేల సింగరేణి క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయని, 3200 క్వార్టర్లు శిధిలావస్థకు చేరుకున్నయని తెలిపారు. వేలాదికరాల భూమి సింగరేణి ఆధీనంలో ఉందని కార్మికులకు సొంతింటి నిర్మాణానికి ఇంటి స్థలం కేటాయించి, రూ.25 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చే వరకు కార్మిక సంఘాలు సంఘాల కతీతంగా పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన ఉండాలని విజ్ఞప్తి చేశారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యత తీసుకోవాలని, మిగతా కార్మిక సంఘాలను ఏకం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుర్రం దేవేందర్, దీకొండ ప్రసాద్, ఎం రాజేందర్, తోట రమేష్, బిక్షపతి, రవి కుమార్, రాజాకు, శంకరు తదితరులు పాల్గొన్నారు.

# దేశసేవ కోసం పట్టుదలతో కృషి చేయాలి

- సైబర్ క్రైమ్ ఏసిపి గిరి కుమార్



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** మామునూర్ పోలీస్ శిక్షణ కళాశాల ఆడిటోరియంలో ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాకర్ వీర్ చక్ర క్యాంప్ కమాండెంట్ ఆధ్వర్యంలో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ 12 రోజుల జాతీయ శిబిరంలో క్యాంపు డిప్యూటీ కమాండెంట్ ఎస్ఎస్ రామదురై అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పర్సనాలిటీ డెవలప్మెంట్ యూనిఫామ్ ఆర్గనైజేషన్ అనే అంశంపై వరంగల్ సైబర్ క్రైమ్ ఏసిపి కె గిరి కుమార్ హాజరై మాట్లాడుతూ పట్టుదలతో యూనిఫామ్ ఆర్మీ కేంద్ర, పారా మిలిటరీ, పోలీసు మరియు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతి సంవత్సరం భారీ రిక్రూట్మెంట్ చేపడుతుందని దీన్ని సద్వినియోగం చేసుకొని దేశసేవ కోసం పట్టుదలతో విజయం సాధించాలని యూనిఫామ్ దేశ రక్షణ కోసం నిరంతరం సేవ చేస్తుందని ఎన్సిసి శిక్షణ పొందుతున్న బీహార్, ఝార్?ండ్ ,ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఎన్సిసి క్యాడేట్లను ఉద్దేశించి ప్రసంగించి వారితో గ్రూప్ డిష్ డిస్కషన్ కూడా చేసినాడు వారిలో ఒక మోటివేటర్గా మనోధైర్యాన్ని నింపాడు. మరో కార్యక్రమంలో క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ కల్నల్ ఎస్ ఎస్ రామదురై 11 రోజుల క్యాంపులో 11 రోజులలో వివిధ పోటీలలో ప్రతిభా కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు మరియు జాతీయ సమైక్యత భావం ఒక నవభారత సమైక్యరాగాన్ని ఈ క్యాంపులో విరబూసినట్లుగా ఉందని, ఒకరి భాష ఒకరు నేర్చుకోవడం ఒకరి సాంప్రదాయ నృత్యాలు పాటలు ఆటలు, వస్త్రాలు, రంగోలి వంటివి నేర్చుకొని మనందరం భారతీయులమే చేయి కలిపి దేశ సమైక్యతలో నవభారత ఐక్యత రాగాన్ని చాటిన క్యాంపు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఎస్ఎస్ రామదురై క్యాడేట్లకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాంప్ అనంతరం సమైక్య భావాన్ని కొనసాగించాలని దేశ సేవ కోసం సైన్యంలో చేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్యాంప్ అడ్జుడెంట్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం ,ఫస్ట్ ఆఫీసర్ దూదల వెంకటేష్ గౌడ్ సుబేదారి మేజర్ జయరాం సింగ్ శిక్షణ జేసీవోలు అజిత్ కదం ,చౌరస్య, సందీప్పవర్, సుతారి పోస్ట్ ఆఫీసర్ గణేష్ రవి సంతోష్, కల్పన, కమల్ కిషోర్, రచన, అపురూప , సంధ్య ,కాత్యాయని ,అరుణ, కుమార స్వామి, , ప్రవీణ్, నిఖిలేష్ పాల్గొన్నారు.

# రాముడి కన్నా ఎక్కువ ఎవరు కాదు

- **రాముడే మాకు దేవుడు ఆయననే మేం పూజిస్తాం**
- **బిజెపి మండల కార్యదర్శి నారాబోయిన శ్రీనివాస్**

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** రాముడే మాకుదేవుడని ఆయననే మేం పూజిస్తామని ,రాముడి కన్నా ఎక్కువ ఎవరు కాదని బిజెపి మండల కార్యదర్శి నారాబోయిన శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. మండలంలోని తాటికొండ లో ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో ని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్తానం భూమి మద్య లో స్వర్గీయ సౌమిత్రి రంగాచార్యుల విగ్రహం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడము జరిగిందని తెలిపారు. రాముడి కన్నా తన తండ్రి రంగాచార్యులే దేవుడని ప్రచారం చేయడం సరైనది కాదని అన్నారు. రంగాచార్యులు పురోహితులుగా, ఆయన చేసిన సేవలు ప్రజలు మరువలేనివని,అతనిని ప్రజలందరం గౌరవిస్తామని,అతను దేవుడని వార్తలు రాయించడం సరైనది కాదని అన్నారు. అతని విగ్రహం పెట్టడానికి ప్రజలు వ్యతిరేకం కాదని,దేవాలయ భూమి మద్యలో ఏర్పాటు చేసిన దానిని మరెక్కడైనా ఏర్పాటు చేసుకో వాలని అన్నారు. తిరుపతి తిరుమల దేవస్థానంలో, వేములవాడలో, యాదగిరి గుట్టలో, తదితర పుణ్యక్షే త్రాలలో పురోహితం చేస్తు ఎందరో అర్చకులు చనిపో యిన సందర్భాలు ఉన్నాయని,ఏ దేవస్తాన భూమిలో పురోహితుల విగ్రహాలు ఏర్పాటు చేయలే దన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులే అలా విగ్రహా న్ని ఏర్పాటు చేయవద్దని, వెంటనే దానిని తీసి మరెక్క డైనా ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగిందని తెలిపారు. రాముడి కన్నా వారి తండ్రే దేవుడని ప్రజలు అంటు న్నారని రంగాచార్యుల కుమారులు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాముడి కన్నా పురోహితుడు దేవుడు అని ఎలాఅంటారని,ఇలాంటి అసత్య ప్రచారా లను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.



# కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి**

**నిర్మల్ రూరల్,సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల,కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ,కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.వరకట్నం, గృహహింస,చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు .క్రిమినల్, సివిల్ కేసులు,భూ వివాదాలు,కుటుంబ తగాదాలు,ఆస్తి గొడవలు కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయని తెలిపారు.దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా



సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు,అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు.అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్,ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు.పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల,జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## ఏఓఐ పోరాట ఫలితంగానే ఇన్సూరెన్స్ సెక్టార్లో జీఎస్టీ రద్దు

**ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. మంజునాథ్**

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** ఏఓఐ పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ సెక్టార్లో జీఎస్టీ ని రద్దు చేసిందని ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. మంజునాథ్ పేర్కొన్నారు. శనివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయి చందన ఫంక్షన్ హాల్‌లో కరీంనగర్ డివిజన్ మహాసభ గాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజనల్ కన్వీనర్ పి.రాజబాబు రెడ్డి అధ్యక్షతన ఎల్ఐసి ఏఓఐ ఎడ్యుకేషన్ సెమినార్ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా నాయకులు మరియు రాష్ట్ర నాయకులు హాజరు కావడం జరిగింది . ఈ సందర్భంగా ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. మంజునాథ్ మాట్లాడుతూ... పలుమార్లు ఐఆర్డిఏ ఆఫీస్, ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద అలాగే అన్ని డివిజనల్ ఆఫీసుల దగ్గర, బ్రాంచ్ ఆఫీస్ ల ముందర, ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎల్ఐసి లో జరిగే పెను మార్పుల గురించి , భవిష్యత్తులో జరిగే ప్రయోజనాల గురించి తెలిపారు.దేశంలోనే అతి పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీ ఎల్ఐసి మాత్రమే అనితెలిపారు.అనంతరం మంచిర్యాల బ్రాంచ్ కమిటీని ప్రకటించడం జరిగింది. అధ్యక్షునిగా సుదం కుమారస్వామి, కార్యదర్శిగా సార్ల వెంకటస్వామి, కోశాధికారిగా ముప్పిడి శ్రీధర్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఏజెంట్లు ముక్త శ్రీనివాస్, గంగాధరీ తిరుపతి, కే. మహేష్, వి వెంకటేశ్వర్లు, జక్కుల కుమార్ లక్ష్మీనారాయణ సుధాకర్ భూమయ్య, యాద శ్రీనివాస్, ఆశీర్వల్సన్, ముత్తే రమేష్, తదితరులు పాల్గొన్నారు డివిజన్ నాయకులు రంగు రాజేశం, బ్రాంచ్ నాయకులు రాందాస్, తిరుపతిరెడ్డి, రమేష్ బాబు, డెవలప్మెంట్ ఆఫీసర్లు క్యాతం ప్రభాకర్, సతీష్, బీమా సఖి మహిళా ఏజెంట్లు పాల్గొన్నారు.



## భాజపా బలోపేతమే మా లక్ష్యం



**పెద్దవంగర, సెప్టెంబర్ 13, (జనంసాక్షి):** భాజపా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే మనందరి లక్ష్యమని జిల్లా నాయకుడు వద్లకొండ రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో "సేవా పక్షం మండల కార్యశాల"కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా నాయకుడు వద్లకొండ రవి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పక్షం రోజులపాటు మండల,బూత్ స్థాయి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్, మండల సేవా పక్షం కన్వీనర్ మెరుగు సందీప్, కో కన్వీనర్ ముద్దరబోయిన శ్రీకాంత్, నాయకులు తలారి సోమన్న, సుధాకర్, ప్రసాద్, బాలు, కిరణ్, గణేష్ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి తెగిన చెరువులు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు నెన్నెల మండలం ఆవడం గ్రామంలోని గుండ్ల చెరువు, చిలుక సముద్రం చెరువుల మత్తడులు తెగి పోయాయి. చెరువుల కింద ఉన్న పంట పొలాల్లోకి వరద నీరు ప్రవహించడంతో పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. గుండ్ల చెరువు, చిలుక సముద్రం చెరువు మత్తడులు తెగిపోవడంతో ఆయా చెరువుల కింద ఆయకట్టు ప్రశ్నర్థకం కానుంది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఆయా చెరువులకు మరమ్మత్తులు చేపట్టాలని, వరద దాటికి కొట్టుకు పోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి

### అధికారిగా దయానంద్



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్13(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారిగా టి.దయానంద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు కామారెడ్డి జిల్లాలో ఎస్.సి.కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దయానంద్ బదిలీపై నిర్మల్ జిల్లా ఎస్.సి.అభివృద్ధి అధికారి(డి ఎస్ సి డి ఓ)గా నియమితులయ్యారు.నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.దయానంద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, క్రమశిక్షణతో పనిచేస్తూ, షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి,మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ ను కలిసిన వారిలో కార్యాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ విక్రంరావును

### పరామర్శించిన మంత్రి వివేక్

**కాసిపేట, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రం రావును గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి పరామర్శించారు. మాజీ వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రం రావు నానమ్మ విజయ లక్ష్మీ ఇటీవల మృతి చెందగా కాసిపేట మండల కేంద్రంలో విక్రం రావు ఇంటికి వెళ్లి వారి నానమ్మ చిత్రపటానికి మంత్రి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట స్థానిక నేతలు ఏనుగు తిరుపతి రెడ్డి, అట్టెపల్లి శ్రీనివాస్, నామసాని రాజు, భారతాని సతీష్, రవీందర్ రావు, నస్పూరి నర్సింగ్, ఆడె జంగు, ఉత్తూరి సత్తయ్య, వేణు తదితరులు ఉన్నారు.



## బీరప్ప కురుమ కుల సంక్షేమ సంఘం

### చెన్నారావుపేట మండల కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** బీరప్ప కురుమ కుల సంక్షేమ సంఘం చెన్నారావుపేట నూతన కమిటీ మండల అధ్యక్షులుగా కుండె కుమారస్వామి, గౌరవ అధ్యక్షులుగా బుర్రి యాదగిరిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఎలక్షన్ ఇంచార్జి అమ్మ రాజేష్, బండి రాజకుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కంకల రాజుల ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యకులుగా ఈర నవీన్, కార్యదర్శిగా చిట్టె కుమారస్వామి,కోశాధికారిగా సిద్దన రమేష్,ముఖ్య సలహాదారులుగా మరాఠి కట్టయ్య, కెంచ అనిల్, మరాఠి రవి, కోరె రవి, మొర్రి వాసు, మేడి రమేష్, కోరె శివకుమార్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కడారి సాయిలు, అమీనాబాద్ గ్రామ ఇంచార్జి మరాఠి రాజు, రాములు, మండల రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడద్దు అండగా నేనున్నా

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మల్హర్, సెప్టెంబర్13 (జనంసాక్షి):** మండలంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి ఓదార్చారు. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో కేసరపు సమ్మయ్య, ఆకుల పెద్ద పోచాలు, కోట మణిలు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి వారికీ ధైర్యం చెప్పి అధైర్యపడద్దు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది అని భరోసా కల్పించారు. మల్లారం గ్రామంలో కోరుగంటి ప్రశాంత్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారికి ప్రగాఢ సంతాపం తెలియజేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ పిఏసిస్ చైర్మన్ చెప్యాల రామారావు, మాజీ ఎంపిటిసి కల్పన మొగిలి, యువత మండల అధ్యక్షులు జాగిరి హరీష్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న తహసీల్దార్ కార్యాలయ ముట్టడి

### జయప్రదం చేయండి

- వృద్ధులకు,వికలాంగులకు పెన్షన్ పెంచాలి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ



**మల్హర్, సెప్టెంబర్13(జనంసాక్షి):** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు, వృద్ధులు, వితంతు పింఛన్లు వెంటనే పెంచా లని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, జిల్లా ప్రదాన ప్రదాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వృద్ధులు వితంతులకు గీత, చేనేత, బీడీ కార్మికులకు రూ 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6,000 వరకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న మండల కేంద్రమైన తాడిచెర్ల లో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్ర మానికి మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వృద్ధులు వితంతువులు గీత, చేనేత, బీడీ కార్మికులు , వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కేటీకే 6 ఇంక్లైన్ గని ప్రమాదానికి పూర్తి

### బాధ్యత యజమాన్యానిది

- టీబీజీకేస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య



**భూపాలపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-6 ఇంక్లైన్‌లో గని ప్రమాదం చోటు చేసుకుంది. టాప్ కూలడంతో సింగరేణి కార్మికుడు రాదండి మొండయ్య (57) తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాలని కార్మిక నాయకులు కోరారు. వన్ సిమ్ ఎస్ఎస్-6 సైడ్ బాటమ్ పనులు జరుగుతున్న సమయంలో అక్కడ రూఫ్ బాగోలే దని కార్మికులు ముందుగానే తెలియజేసినప్పటికీ, అధికారులు పనులూ చేయాలని సూచించడంతో పనులు కొనసాగించగా సడన్‌గా రూఫ్ కూలింది. ఇంకా, వన్ సిమ్ ఎస్ఎస్‌కి అసలు పర్మిషన్ లేనట్టుగా తెలుస్తోంది. దీనిపై వెంటనే విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, గాయపడిన కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, టీబీజీకేస్ సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బాసనపెల్లి కుమారస్వామి, కేటీకే-6 సెక్రటరీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో

### ఉచిత మెడికల్ క్యాంప్



**పరకాల, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో శనివారం రోజున ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. క్యాంప్ లో భాగంగా అధ్యక్షులు బొట్లఅరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తీవ్ర అనారోగ్యల భారిన పడి విష జ్వరాలు అధికం అవుతున్నందున ప్రవైట్ ఆసుపత్రి కి వెల్లి వైద్యం చేయించుకోలేని వారి మేలు కోరి ప్రముఖ వైద్యులు, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కె.విశ్వంత్ రెడ్డి ఎండి చే కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఉంచితగా అందించడం జరిగిందనీ తెలిపారు. క్యాంపులో ఉచిత కన్సల్టేషన్, రక్త పరీక్షలు,ఉచిత మందుల పంపిణీ చేశారు. డెంటల్ సంబంధిత వ్యాధులకు డాక్టర్ ఎం. బాపురావు చే వైద్యం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ ఇంచార్జ్‌లు కాకి శరత్ చంద్ర, మచ్చ చందర్, పెండేల అజయ్ , సలహాదారు కాకి సతీష్, కార్యదర్శి బరిగెల విజేందర్, ఉపాధ్యక్షులు బరిగెల శ్రీను, కార్యవర్గ సభ్యులు మచ్చ టెనం, భవేష్ , సుమంత్, దుర్గప్రసాద్, పవన్ , స్టీఫెన్, రజినీకాంత్, బొట్ల రమ్య మరియు గ్రామ మాజీ సర్పంచ్ గంట సమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ లతవిక్రమ్, గ్రామ పెద్దలు కేతపాక రవి , ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు తప్పని యూరియా తిప్పలు

### పక్షం రోజులుగా పడిగాపులు

**ఖానాపూర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** రైతులకు వరి సాగుకు అవసరమైన యూరియా తిప్పలు తప్పడం లేదు. శనివారం మండలంలోని సత్తనపల్లి సహకార సంఘ కార్యాలయం వద్ద రైతులు యూరియా కోసం నిరీక్షించారు. గత వారం రోజులుగా యూరియా కోసం వేచి చూస్తున్నామని చివరికి ఒక్క లారీ వచ్చిందని రైతులు స్పష్టం చేశారు. ఎవరికి సరిపోకుండా యూరియా వస్తుందని పక్షం రోజు లుగా కార్యాలయం చుట్టూ యూరియా బస్తా కోసం తిరుగుతున్నామని రైతులు వాపోతున్నారు. వరి సాగుకు సమయానుకూలంగా యూరియా వేస్తే కానీ దిగుబడి రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం వచ్చిన యూరి యాను ఎకరాకు ఒక సంచి చొప్పున రైతులకు అందజేస్తున్నామని స్పష్టం చేస్తున్నా రు. రైతులకు అవసరమైనన్ని బస్తాలు ఇవ్వాలని రైతులు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.



## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

- నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గట్టు మల్లేష్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 13, (జనంసాక్షి):** పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గట్టు మల్లేష్ అన్నారు. శనివారం ఆయన గొల్లపల్లి ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ తో కలిసి నెన్నెల మండల కేంద్రంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషితో బెల్లంపల్లి నియోజకవర్గానికి ఎక్కువ శాతం లబ్ధిదారులు ఎంపికయ్యేలా చర్యలు తీసుకుంటున్నారని, పేదల ఆరోగ్య అవసరాలను గుర్తించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసి మరోసారి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేదల మనిషి అని నిరూపించుకున్నారని అన్నారు. గంగిశెట్టి శంకరి, కీసరి విష్ణువర్ధన్, కర్నె జ్యోతి, బుద్దార్తి అస్మిత, ఇప్ప మల్లిక, షేక్ ఫాతిమా, దుగుట లింగయ్యలకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలండి పోషమల్లు, మిట్ట కిరణ్, పుప్పాల చిరంజీవి, మిట్ట వెంకటేష్, గన్న సతీష్, సత్యంశెట్టి మల్లేష్, అల్లంపల్లి సంజీవ్, కొండు రాహుల్, కొండు శివ, భుక్య రవి, షేక్ గౌస్, చిడం అశోక్, దుగుట కిరణ్, సారె లింగయ్య, నానయ్య, రాజలింగు, మల్లేష్ పాల్గొన్నారు.

## లంబాడీతండా (కే) గ్రామస్తుల నిరసన



**కాసిపేట, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని, కాసిపేట మండలం లంబాడీతండా(కే) గ్రామస్తులు శనివారం నిరసన తెలిపారు. గ్రామంలో మురుగునీరు ఇళ్లలో చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నేషనల్ హై వే 63 పనులు జరుగుతున్న సమయంలో కల్వర్ట్ మోరి తియడం జరిగిందని, ఈ కల్వర్ట్ ద్వారా సోమగూడెంలోని డ్రైనేజీ, మురుగు నీరు లంబాడీ తండా (కే)లోని ఇళ్ళలోకి చేరుతున్నాయన్నారు. దీని వల్ల ఇబ్బందులకు గురికావడంతో పాటు రోగాల పాలవుతున్నామని మండిపడ్డారు. వర్ష కాలం కావడంతో మురుగు నీరు చెత్త చెదరం అంత నిండి నిలువ అవుతుందని, దోమలు వ్యాపించి గ్రామంలోని ప్రజలు విష జ్వరాల పాలు కావడం జరుగుతుందని, వెంటనే సమస్య పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు మెడికల్ కిట్లు,లైబ్రరీ స్టడీ

### టేబుల్స్ అందజేత

**ఖానాపూర్ రూరల్ 13 సెప్టెంబర్ (జనంసాక్షి):** మస్కాపూర్ హైస్కూల్ భాషోపాధ్యాయులు వెన్నం అంజయ్య శనివారం విద్యార్థులకు మెడికల్ కిట్లు, లైబ్రరీ స్టడీ టేబుల్స్, పిల్లలు కూర్చునే మ్యాట్ అందచేసి తన ఉదారతను చాటుకున్నారు. మస్కాపూర్ విద్యార్థులకు రెండువేల విలువచేసే మెడికల్ కిట్లు,నెయిల్ కట్టర్లు, విద్యార్థిని లకు అందచేసిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కాగా ఇదే రోజు కాగజ్ నగర్ మండలం బారెగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లైబ్రరీలో కూర్చుండి చదువుకునేందుకు ఐదు వేల విలువచేసే స్టడీ టేబుల్స్, కూర్చునే మ్యాట్ ను అందచేశారు. ఈ సందర్భంగా వెన్నం అంజయ్యను ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, కుర్ర శేఖర్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, జాగ్దండ్ లక్ష్మణ్ రావు, రాపర్తి కిషన్ ప్రసాద్, బాదోల్ల రవి కుమార్ తదితరులు అభినందించారు.

# నగరాభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

- కేరళ అర్బన్ కాంక్లేవ్- 2025 సదస్సులో ప్రసంగించిన మేయర్



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** వరంగల్ నగరాభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.కేరళ ప్రభుత్వం తొలి సారిగా కేరళ అర్బన్ కాంక్లేవ్- 2025 పేరుతో నిర్వహిస్తున్న మేయర్ ల ఫోరం సదస్సులో కేరళ మున్సిపల్ శాఖ మంత్రి/కేరళ అర్బన్ ఎన్ క్లైవ్ - 2025 చైర్మెన్ రాజేష్ కొచ్చి మేయర్ అనిల్ కుమార్ కొలంబియా,సౌత్ ఆఫ్రికా, ఆఫ్రికా బ్రెజిల్ మాల్దీవ్స్ వివిధ రాష్ట్రాల నుండి హాజరైన మేయర్ ల సదస్సులో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పాల్గొని రెండవ రోజు (శనివారం) గ్రేటర్ వరంగల్ నగరం లో వేగవంతమైన పట్టణీకరణ సమష్టి స్థిరమైన అభివృద్ధి, సామాజిక పురోగతి కొరకు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూలంకˇషంగా వివరించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణా రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి వరంగల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని, అందులో భాగంగా వరంగల్ మాస్టర్ ప్లాన్ ను ఆమోదించారని అన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జిడి ఏర్పాటుకు ఇప్పటికే రూ 4170 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. వరంగల్లో విమానాశ్రయం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకొంటున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, హుజురాబాద్ వద్ద రూ.150 కోట్ల వ్యయంతో 25 ఎకరాల స్థలంలో 6 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను నెలకొల్పుటకు చర్యలు వేగవంతంగా కొనసాగు తున్నయని అన్నారు.వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా నగరంలో ఏర్పాటుచేసిన ఎఫ్ఎస్‌టిపిలు, ఎస్టీపీలు, బయో మైనింగ్ తో పాటు బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు విండ్రో కంపోస్టు యూనిట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నూతనంగా ఏర్పాటు నగరంలోని రెండు కూరగాయల మార్కెట్ లలో అక్కడి కూరగాయల వ్యర్థాలతో బయో గ్యాస్ ప్లాంట్ ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ నగర ప్రాంతాల్లో వరదల నియంత్రణ, భూగర్భజలాల రీఛార్జ్ మరియు పర్యావరణ పరిరక్షణకు, పర్యాటకులను ఆకర్షించే విధంగా స్పాంజ్ పార్కుల ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిడబ్ల్యూ ఎంసీ లోని (ఇన్టిగ్రేటెడ్ కమాండ్ , కంట్రోల్ సెంటర్) ద్వారా  పారిశుధ్యం, వాతావరణ మానిటరింగ్ వాయు వు, శబ్దం, వర్షపాతం, ఉష్ణోగ్రత వంటి వాతావరణ సంబంధిత డేటా సేకరణ తో పాటు డిజిటల్ మునిసిపల్ సేవల మెరుగుదల, అత్యవసర స్పందన, విపత్తుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి సేవలు అందిస్తున్నామని అన్నారు.బల్దియా తరఫున ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల తో పాటు రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేయడానికి నూతనంగా తీసుకు వచ్చిన బిల్డ్ నౌ లో టెక్నాలజీ వినియోగిస్తూ అధునాతన సాంకేతికతను తీసు కురావడం జరిగిందని, కార్పొరేషన్ స్వయం సమృద్ధి సాధించడానికి ల్యాండ్ లేఔట్స్ ద్వారా ఓపెన్ స్పేసెస్ లలో పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతు ందని, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్(పిపిపి)విధానంలో అభివృద్ధి పనులు సచేప డుతూ కేటాయించి ఆర్థిక వనరులను పెంపొందించుకోవడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నగరానికి మంజూరుచేసిన స్టాంపు డ్యూటీ నిధులను నగర అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని అన్నారు. కార్పొరేషన్ స్వయం సమృద్ధిని సాధించడానికి చేపట్టిన కార్యక్రమాల్లో భాగం గా ప్రజల నుండి పన్నులను వసూలు చేయడం భువన్ యాప్ ద్వారా ప్రాప ర్టీని అస్సెస్ చేయడం, మై జిడబ్ల్యూ ఎంసీ ఆప్ ద్వారా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం జరుగుతున్నదని అన్నారు.జిడబ్ల్యూఎంసీ బడ్జెట్ లో ప్రతీ ఏటా 10% గ్రీనరీ అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యావరణ పరిర క్షణకు పచ్చదనం పెంచుతున్నట్లు తెలిపారు.జీ డబ్ల్యు ఎం సి ఆస్తి పన్ను చెల్లింపుల కోసం డిజిటల్ బార్‌కోడ్‌లను (క్యూ ఆర్ కోడ్‌లు) ఉపయోగించే విధానాన్ని రాష్ట్రంలోనే తొలి సారిగా ప్రవేశపెట్టి పన్ను చెల్లింపుదారులు మొబైల్ యాప్‌లు/ ఆన్‌లైన్ పోర్టల్‌ల ద్వారా తక్షణమే చెల్లించడానికి అసెస్ మెంట్ నోటీసులపై కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లించే వెసులుబాటు కల్పించినట్లు మేయర్ తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి పలు నగరాల మేయర్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత

మంత్రి గడ్డం వివేక్



**శ్రీరాంపూర్ /భీమారం. సెప్టెంబర్ 13,(జనంసాక్షి):** ప్రభుత్వం మహిళల ఆర్థి క అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని మత్స్యశాఖ మహిళా సంఘాలకు చేయూత అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లతో కలిసి మత్స్యకారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో మత్స్యశాఖ మహిళా సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం సంతోష ంగా ఉందని, ప్రతిపాదిత మహిళా సహకార సంఘాన్ని తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 132 సంఘాలు నమోదు అయి ఉన్నాయని, సంఘ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం 5 లక్షల రూపా యల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారుల మహిళా సంఘాలకు ప్రభుత్వం 21 వేల కోట్ల రూపా యలు కేటాయించిందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అధికార యంత్రాంగం సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హు లైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం 134 మంది మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి యూనియన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే



**నిర్మల్ రూరల్,సెప్టెంబర్13(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోనీ ఎల్ఐసి యూనియన్ భవన నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా రూ.5 లక్షల ను బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంజూరు చేశారు.సంబంధిత ప్రొసీడింగ్ పత్రాన్ని యూనియన్ సభ్యులకు అందజే శారు. నిధులను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని యూ నియన్ సభ్యులు శనివారం శాలువాతో సత్కరించారు.

# రాజీ మార్గమే రాజమార్గం

- లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జ్ సాయికిరన్ కసమల

**లకెట్టిపేట, సెప్టెంబరు 13 (జనంసాక్షి):** లక్షెట్టిపేట  రాజీ మార్గమే రాజ మార్గం అని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జ సాయికిరన్ కసమల' అన్నారు. శనివారం పట్టణం న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ చిన్న చిన్న విషయంలో తగాదాలు పెట్టుకుని విలువైన సమయంను కోర్టుల చుట్టు తిరిగి తమ సమయం వృదా చేసుకోకూడదని కక్షిదారుల సౌకర్యార్థం న్యాయ సేవాధికార సంస్థ ఈ అవకాశం కల్పిం చడం జరిగిందన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్న సద్వినియోగం చేసుకో వాలని లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని తెలిపారు. ల' కట్టిపేట న్యాయస్తానం పరిధిలో కక్షిదారులు రాజీ పడ్డ సుమారు 562కేసులను జడ్జ్ పరిష్కరించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొ మిరెడ్డి సత్తన్న, ప్రధానకార్యదర్శి ప్రదీప్ కుమార్, ఏజీపీ సత్యం, సీనియర్ న్యాయవాదులు భూంరెడ్డి, కారుకూరి సురేందర్, నళినికాంత్, గడికొప్పుల కిరణ్ కుమార్ తోపాటు పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




# పోలీస్ బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

- పర్యవేక్షించిన ఎమ్మెల్యే హరీష్ బాబు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫా బాద్ జిల్లా కాగజ్ నగర్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ఆవరణలో శనివారం పోలీస్ బం దోబస్తు మధ్య యూరియా పంపిణీ ప్రారంభమైంది. కాగజ్ నగర్ రూర ల్ సిఐ కుమార్ స్వామి, టౌన్ సిఐ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య యూరియా పం పిణీ కార్యక్రమాన్ని సహకార సంఘం అధికారులు ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు యూరియా  పంపిణీ కేంద్రాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ  సంయమనం పాటించి ఎరువుల ను తీసుకో వాలని కోరారు. రైతులెవరు అధైర్య పడద్దని భరోసా కల్పించారు. సిర్పూర్ నియోజకవర్గానికి 1000 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. శనివారం 3 లారీలు యూరియా రాగ ,2  లారీల యూరియాను కొత్తపేట సహకార సంఘం లో పంపిణీ చేయించారు. ఒక లారీ యూరియాను జంబుగా రైతు వేదిక వద్ద పంపిణీ చేయించారు. గత 2 నెలలుగా యూరయ కొరతతో  రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి రైతుకు రెండు బస్తాలు టోకెన్లు గా పంపిం చేశారు. యూరియా పంపిణీ సందర్భంగా టౌన్ ఎస్ఐ యాదగిరి, ఇస్ గాంఎస్సై కళ్యాణ్, రూరల్ ఎస్సై సందీప్‌ల ఆధ్వర్యంలో రైతులకు యూరియా  బస్తాలు పంపిణీ చేశారు.



# పురుగు మందుల వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**  నకిలీ గడ్డి మందు ఇచ్చి వ రి పంటకు నష్టం కలిగించిన పురుగు మందుల వ్యాపారిపై చర్య లు తీసుకోవాలని రైతులు మండల కేంద్రంలోని ప్రధాన రహదా రిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం నందిగామ గ్రామానికి చెందిన ఇస్లావత్ రాజ్ కుమార్ తన మూడెకరాల  పంటలో కలుపు నివారణకు మండల కేంద్రంలోని ఖాజా మైనోద్దీన్ ఫర్టిలైజర్ షాప్‌లో గడ్డి మందును కొనుగోలు చేసి పిచికారి చేశాడు. దీంతో వరి పంట ఎండిపోయి నష్టం వాటిల్లింది. దీనిపై షాపు యజమానిని నిలదీ యగా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి నష్టపరిహారం చెల్లిస్తానని చెప్పినట్లు తెలిపాడు. 20 రోజులు గడిచినప్పటికీ ఎలాంటి నష్టపరి హారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. నకిలీ గడ్డి మందు అమ్మిన పురుగుమందుల యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాల ని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలను

# ఘనంగా నిర్వహించుకుందాం



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 13(జనంసాక్షి):** మండల కేంద్రంలో శనివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 22 నుండి దేవీ నవ రాత్రి ఉత్సవాల నిర్వహణకై స్టార్ యూత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చారు. ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే ఉత్సవాలను ఘనంగా అందరూ కలిసి, సమిష్టిగా నిర్వహించుకోవాలని అమ్మవారి నిర్వహణ కమిటీ బాధ్యులు ముక్కెర భిక్షపతి అన్నారు. నవరాత్రి ఉత్సవాలు అయిపోయేవరకు మాల దారులకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా యూత్ కమిటీ సభ్యులకు ఆయా బాధ్యతలు అప్పగించారు. చందాలు,పూజా సామగ్రి, లైటింగ్, డెకరేషన్, ప్రసాద పంపిణీ, డ్రెస్ కోడ్, తదితర పనుల గురించి చర్చించి బాధ్య తలు అప్పగించారు. ఇట్టి సమావేశంలో అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ, స్టార్ యూత్ అధ్యక్షుడు పున్నెం కిరణ్, నూక ప్రభాకర్, రామనాథం, లక్ష్మణ చారి, లాలయ్య, ప్రశాంత్, సందీప్, మహంత్, తోపాటు శిరీష, ప్రసన్న, లావ ణ్య, సరిత, అశ్విని తదితరులు గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మరణించిన గొర్రెల కాపారులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

- బిజెపి రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి



**మహదేవపూర్: సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** పెద్దంపేట గోదావరి సమీపంన పిడుగుపాటుతో 94 గొర్రెలు మృతి చెందినవి. గొర్రెల కాపారులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివా రము రోజున బిజెపి రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి అంబటిపల్లి గ్రామా నికి చెందిన గొర్ల కాపారుల ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించినారు. అదే సమ యంలో కండ్లముదే ఒక గొర్రె అక్కడికక్కడే మృతి చెందగా 3000 రూపాయలు నగదుగా అందజేసినట్లు తెలిపారు. అనంతరం భూపాల్ పల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు జిల్లా పశువు వైద్యాధికారితో ఫోన్ కాల్ లో మాట్లాడి విపత్తు నిర్వహ ణ 130 గొర్రెలకు నష్టపరిహారం ఇవ్వాలని అధికారులను జరిగిందన్నారు.

## ఆగ మేఘాల మీద కటాక్షపురం మత్తడి మరమ్మతు

సీఐ సంతోష్

**ఆత్మకూర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** వరంగల్ నుండి భూపాలపట్నం వెళ్లే జాతీయ రహదారి 163 ఆనుకొని ఉన్న మత్తడి గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన పోలీసులు ఆగం మేఘాల మీద మరమ్మ తులు చేయించారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపురం పెద్ద చెరువు మత్తడి పై గుంతలు పడి గత వారం రోజుల నుంచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించిన ఆత్మకూరు సిఐ సంతోష్ ఆగమేఘాలమీద మరమ్మతులు చేయించి వాహనదాలకు ఇబ్బందులు లేకుండా తొలగించారు.



# సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అదజేసిన ఎస్ఎఫ్ఐ నేతలు



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్13 (జనంసాక్షి):** మెనూ ప్రకారం భోజనం పెట్టని ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహబూబా బాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు అన్నారు. శనివారం మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో గురుకులా విద్యార్థుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతూ ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి బసు మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలోని ఎస్సీ బాలికల సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యార్థులకు మేను ప్రకారం భోజనం అందించాలని గురుకులంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజ నం పెట్టకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యా ర్థులకు ఉండే మరుగుదొడ్లు నిరంతరం అపరిశుభ్రంగా ఉంటూ విద్యార్థుల కు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని వాపోయారు కొత్త మెను వచ్చిన దాని ప్రకారం విద్యార్థులకు గురుకులంలో భోజనం టిఫిన్లు అందడం లేదని మండిపడ్డారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గురుకులాల పట్ల అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలలో ఉన్నత అధికారులు తనిఖీలు నిర్వహించిన విద్యార్థులకు సరైన పౌష్టిక ఆహారం అందడం లేదని అన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెట్టక పోవడం వల్ల చాలామంది విద్యార్థులు హాస్టల్లో ఉండడానికి ఇష్టపడడం లేదని అన్నారు. ఆర్ సి ఓ మహబూబాబాద్ జిల్లా గురుకులల్లోని కనీసం తనిఖీలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని అన్నారు వెంటనే మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ బాలికల ప్రిన్సిపల్ పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అమీర్ పట్టణ అధ్యక్ష కార్యద ర్శులు పవన్ రాకేష్ జిల్లా నాయకులు వీరేందర్ వంశీ అనిల్ యాకన్న అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ఏజెన్సీ గ్రామాలలో కొత్త రోడ్లు నిర్మించాలి

- సిపిఐ పార్టీ ములుగు మండల ఏజెన్సీ జోన్ కార్యదర్శి కృష్ణయ్య



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన. జగ్గన్నగూడెం గ్రామం నుండి ఊటాయి రాంపూర్ వరకు సుమారు పదిహేను కిలోమీటర్ల కొత్త రోడ్లు నిర్మించాలి. కొత్తగూడెం మం డలం. పంచిత్పల్లి నుండి ములుగు మండలం కన్నాయి గూడెం వరకు నాలుగు కిలోమీటర్లు, కన్నాయిగూడెం గ్రామం నుండి లక్నవరం కట్ట వరకు నాలుగు కిలోమీటర్లు కొత్త రోడ్డు నిర్మించాలని, ములుగు మండలం కొత్తూరు యాపల గడ్డ నుండి ఐదు కిలోమీటర్లు పొట్లాపూర్ గ్రామం వరకు నూతన రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామాల రోడ్లను భారత కమ్యూనిస్టు పార్టీ ముల ుగు మండలం ప్రతినిధి బృందం మంకిడి కృష్ణయ్య నాయకత్వంలో ఆయా రోడ్లను పరిశీలించడం జరిగింది. ములుగు మండలం లోని పొట్లాపూర్ గ్రామం నుండి నల్లమిల్లి మండలం కొండాపూర్ మరియు కోనాపూర్ గ్రామాల వరకు సుమారు 15 కిలోమీటర్లు కొత్త నిర్మించాలని డిమాండ్ చేశారు. పరిశీలించిన అనంతరం సిపిఐ పార్టీ ఏజెన్సీ జోన్ కార్యదర్శి మంకిడి కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ, ములుగు మండల ఏజెన్సీ గ్రామా లు ఆదివాసీలు అభివృద్ధి కావాలంటే. ఈ నూతన రోడ్లను ప్రభుత్వం నిర్మించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జోక్యం చేసుకొని ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఈ ప్రాంత నూతన రోడ్ల కొరకు ప్రయత్నం చేసి గిరిజ నులను ఆదివాసులను ఆదుకోవాలని మనవి చేశారు. ములుగు జిల్లా అధికా రులు సర్వే చేసి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ నూతన రోడ్ల పరిశీలన కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు దబ్బకట్ల నరసయ్య, కల్తీ తిరుపతి, సంపత్, గొంది సాంబయ్య, ఆగమైన సాంబయ్య పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల

## పాఠశాలలో హిందీ దివాస్



**ఆత్మకూరు, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో హిందీ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు అయిన అత్తర్ ఫాతిమా ను శాలువా కప్పి సత్కరించారు.ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ హిందీ భాష మన రాజ్య భాష, మన దేశం లో అత్యధిక ప్రజలు హిందీ భాషలో మాట్లాడుతారు.హిందీ హమా రీ శాన్ హై,భారత్ కి పహచాన్ హై అని కొనియాడారు.అదేవిధంగా హిందీ ఉపాధ్యాయురాలు అయిన అత్తర్ ఫాతిమా మాట్లాడుతూ హిందీ ఏకత మే జోడ్ నే వాలి కడి హై, హిందీ ప్యారి భాషా హై,హిందీ కో అప్నయింగే సంస్కృ తి కో బచయింగే. హిందీ భాష అందరినీ కలుపుతుంది,మన సంస్కృతిని కాపా డుతుంది.ప్రపంచంలో మాట్లాడే ప్రముఖ భాషలలో హిందీ కూడా ఒకటి అని హిందీ భాషను కొనియాడారు. అలాగే విద్యార్థులు హిందీలో పాటలు పాడి నృత్యాలు చేశారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వార కళ్యాణం

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్ర ంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శని వారం రోజును పురస్కరించుకొని శ్రీస్వామివారి వారకల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహి ంచారు.వివిధ గ్రామా లనుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, డాక్టర్ వేముల వెంక టేశ్వర్లు, గోలి రాజ శేఖర్, గణగోని రమేష్, దేవాలయ ఈవో లక్ష్మీప్ర సన్న, సూపరింటెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బ్రాహ్మ ణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచా ర్యులు, కృష్ణమా చార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజ శేఖర్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



# తేనెటీగల పెంపకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

అండగా ఉండాలని అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. స్థానికంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం కూడా ఉన్నందున నిరుద్యోగులు అందులో చేరి ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని తెలియజేశారు. స్థానిక సింగరేణి ఆసుపత్రిలో సరిపడా వైద్యులను నియమించి మెరుగైన వైద్యం అందించేందుకు సింగరేణి యాజమాన్యం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. సింగరేణి చైర్మన్ ఎండి బలరాం మాట్లాడుతూ తేనెటీగలతో అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. అందుకే రాష్ట్రంలోని కొత్తగూడెం, భూపాలపల్లి ప్రాంతాల్లో తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా తేనెటీగల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దీంతో కొంతమందికి ఉపాధి అవకాశం లభించడంతోపాటు స్వచ్ఛమైన తేనె అందుబాటులో ఉంటుందన్నారు. ఈ స్వచ్ఛమైన తేనె విక్రయాలకు కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు, వ్యవసాయ పంట దిగుబడుల పెరుగుదలకు ఈ తేనెటీగల పెంపకం ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా అనారోగ్య సమస్యలకు కూడా తేనే ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. సింగరేణి సంస్థ ఈ ప్రాంత అభివృద్ధికి అండగా ఉంటుందని, మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, కొంతమేర తమవంతుగా ఉపాధి అవకాశాలు కూడా కల్పించి ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సింగరేణి సంస్థ తేనెటీగల పెంపకం చేపట్టి మహిళలకు ఉపాధి కల్పించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలన్నారు. తేనెటీగల పెంపకంతో అనేక లాభాలు ఉన్నాయని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ ఎల్ వి సూర్య నారాయణ, ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ జీఎం సైదులు, ఎస్ఓ టు జీఎం కవీంద్ర, ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ టి. పోషమల్లు, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, గుర్తింపు సంఘం ఎఐటియుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిథ్య సంఘం ఐఎన్ టియుసి జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్, ఇతర అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల తల్లిదండ్రుల సమావేశం

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల మొత్తం (24) వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ (తల్లిదండ్రుల సమావేశము) ఏర్పాటు చేయడము జరిగినది. అన్ని వసతి గృహాలలో తల్లిదండ్రులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని వారి విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఆ సూచనలు సలహాలు తూచా తప్పకుండా పాటించి భవిష్యత్తులో అన్ని వసతి గృహాలు సజావుగా నడపడానికి ఎంతో తోడ్పడు తున్నవి ఇట్టి వసతి గృహాలలో వసతి గృహ అధికారులు సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొని విజయవంతము చేయనైనది, ఇట్టి పేరెంట్స్ కమిటీ సమావేశాలు జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఎం.నరసింహస్వామి, ఎస్సీ బాయ్స్ హాస్టల్ బలపాల, బాలికల హాస్టల్ కురవి , మరిపెడలలో స్వయంగా పాల్గొని విజయవంతంగా చేశారు.

## కాళోజి పురస్కార గ్రహీత నెల్లుట్ల రమాదేవిని సన్మానించిన యాద శ్రీనివాస్

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 13 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లికి చెంది న రచయిత్రి నెల్లుట్ల రమాదేవికి కాళోజి పురస్కారం అవార్డు అందుకున్న సందర్భంగా డివిజన్ కేంద్రంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు యాద శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నెల్లుట రమాదేవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కాళోజీ పురస్కా రం అవార్డు పొందిన నెల్లుట్ల రమాదేవిని ఇంటర్నేషన ల్ వైశ్య ఫెడరేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు రావడం మనందరికీ గర్వకారణం అని ముందు ముందు మరిన్ని సత్కారాలు పొందాలని ఈ సందర్భంగా ఆత్మీయ సన్మానం చేసినట్లు అధ్యక్షుడు యాద శ్రీనివాస్ తెలిపారు.



# దానం అడుక్కొచ్చిన భూమిని కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

**స్పందించిన ఎమ్మెల్యే గండ్ర**

**తహసిల్దార్ కు ఆదేశాల జారీ**

**ఎస్సీ కమ్యూనిటీ హాలుకు హామీ**

**ఎస్సీ కాలనీవాసుల హర్షం**



చిట్యాల, సెప్టెంబర్ 13( జనంసాక్షి ) దానం అడుక్కొచ్చిన భూమిని కాపాడాలని , మండల కేంద్ర శివారు రాంనగర్ కాలనీకి చెందిన కాలనీ ప్రజలు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కలసి వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన బీరవోలు పాపిరెడ్డి తనకు చెందిన భూములు విక్రయిస్తున్న క్రమంలో ఎస్సీ కాలనీ కి చెందిన కీర్తిశేషులు ఆరేపల్లి ఆగయ్య, కటుకూరి నరసయ్య, ఆరపల్లి అంకుష్, మరి కొంతమంది గ్రామ పెద్దలు పాపిరెడ్డి కింద వెట్టి చాకిరి చేశామని, తమ కాలనీకి దానంగా 10 గుంటల భూమిని ఇవ్వాలని వేడుకున్నారు. దయార్ద్ర హృదయంతో ఉన్న పాపిరెడ్డి ఎస్సీ కాలనీకి సర్వే నంబర్ 809/1 లో ఆరు గుంటల భూమిని కేటాయిస్తూ అప్పటి సర్పంచ్ కొక్కుల సదానందం ఆధ్వర్యంలో 15-12-1997 దాన పత్రాన్ని రాసి ఇచ్చారు. అప్పటినుండి ఖాళీగా ఉన్న స్థలంపై గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కన్నేసి విక్రయించేందుకు ఉపక్రమించారు. గుంటకు రూ లక్ష చొప్పున ఒప్పందం చేసుకుని ఓ బిజెపి మండల నాయకుడికి విక్రయించినట్లు సమాచారం. దానం అడుక్కొచ్చిన భూమిని విక్రయించరాదని, అమ్మిన, కొనుగోలు చేసిన వ్యక్తులకు గ్రామస్తులంతా హెచ్చరిం చినప్పటికీ భూమినీ క్రయవిక్రయాలు జరిపినట్లు ఎమ్మెల్యేకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆధారాలతో సమర్పించినట్లు పేర్కొన్నారు. దీనితో స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తహసిల్దార్ కు ఫోన్ చేసి దానం ఇచ్చిన భూమి పై సమగ్ర విచారణ జరిపి , బౌండరీ లైన్లు ఏర్పాటు చేయాలని, అందులో ప్రభుత్వ ఖర్చులతో కాలనీవాసులు కోరుకున్న విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపడతానని కాలనీ ప్రజలు కు హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్, తహసిల్దార్ లకు ఫార్వర్డ్ చేస్తున్నట్లు చెప్పారు. తమరి ఆధ్వర్యంలో దానం అడుక్కొచ్చిన స్థలంలో కాలనీకి ఉపయోగపడే విధంగా తమరి చేత శంకుస్థాపన చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో గ్రామ పెద్దలు కటుకూరి నరసయ్య, ఆరేపల్లి అంకుష్, దాసరపు సాంబయ్య, మహిళలు ముత్యాల వినోద, లక్ష్మి, శీలపాక సరోజన, తోగరు జ్యోతి,శీలపాక లక్ష్మి, దాసారపు భాగ్యమ్మ, ఏ కు సమ్మక్క, ముత్యాల లక్ష్మి, ల తో పాటు 50 మంది మహిళలు, యువకులు ఉన్నారు.

# కొత్తకొండ దేవస్థానంలో సీఐ పులి రమేష్‌కు సన్మానం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** ప్రజల ప్రాణాలను రక్షించడంలో తమ ప్రాణాలనైనా పణంగా పెట్టే పోలీసు శాఖ విధివిధానాల్లో మరోసారి ఫ్రెండ్లీ పోలీసింగ్ ఔన్నత్యం నిరూపించారు. గత రాత్రి 1:30 ప్రాంతంలో గోపాలపురం వాగులో చిక్కుకున్న ఓ ప్రైవేట్ స్కూలు ఉపాధ్యాయుని ప్రాణాలను రక్షించేందుకు ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై ప్రవీణ్ కుమార్, గతమ సిబ్బందితో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ఉపాధ్యాయుని సురక్షితంగా బయటకు తీశారు. సమాజానికి విద్యాబోధ చేస్తున్న ఓ గురువు ప్రాణాలను కాపాడిన ఈ సంఘటనను స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఈవో ఆదేశానుసారం శనివారం దేవాలయ అర్చక బృందం ప్రత్యేకంగా ఘన సన్మానం నిర్వహించారు.ఆలయ కార్యాలయం వద్ద



సీఐ పులి రమేష్,ఎస్ఐ రాజు కు శాలువాలు కప్పి, పూలమాలలతో సన్మానించారు. అర్చకులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ఎల్లప్పుడూ ముందుండే పోలీసు శాఖకు మన కృతజ్ఞతలు ఎల్లప్పుడూ ఉంటాయి. ఇలాంటి ధైర్యవంతమైన స్పందన వల్లే ప్రజల విశ్వాసం పెరుగుతోంది అన్నారు. దేవాలయ సిబ్బంది కూడా ఈ సందర్భంగా పోలీసు శాఖ సేవలను అభినందించారు.

# మైనారిటీ గురుకులంలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** హిందీ భాష భారత దేశ జాతీయ సమైక్యతకు ప్రతీక అని మహబూబాబాద్ మైనార్టీ గురుకుల పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ నరేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ మైనారిటీ గురుకుల పాఠశాల లో శనివారము రోజున అకాడమిక్ కోఆర్డినేటర్ నరేష్ అధ్యక్షతన హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. హిందీ ఉపాధ్యాయురాలు వేముల కల్పన మరియు ఆర్ట్ టీచర్ రామకృష్ణ ప్రోత్సాహంతో వివిధ తరగతుల విద్యార్థులు 30 చార్ట్ లను తయారు చేసి ప్రదర్శనను నిర్వహించినారు.

# విద్యాసంస్థలన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలి

భవనం మొత్తం విద్యుత్తు సరఫరాకు ప్రమాదం ఏర్పడింది.విద్యార్థినులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.తడిసిన గోడలన్నీ విద్యుత్తు షాక్ ను ఇచ్చాయి.వెంటనే అప్రత్తమైన సిబ్బంది ప్రిన్సిపాల్ తో సహా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు.సెల్లార్ లో నిలిచిన నీటివల్ల 13లక్షల విలువైన జిమ్ పరికరాలు పాడైపోయినవి.అలాగే గ్రౌండ్ ఫ్లోర్ లో గల వంట సామగ్రి నిల్వ గది పూర్తిగా నీట మునిగి విద్యార్థుల వంటకోసం వాడవలసిన సరుకులన్నీ తడిసి పాడైనవి.ఈ పరిస్థితులలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహకారంతో ప్రిన్సిపాల్ విద్యార్థులను ఇతర హాస్టల్స్ కు తరలించారు.నీట మునిగిన సెల్లార్ ను ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మరియు ఇతర అధికారుల చొరవతో నీటినన్నిటిని తోడి శుభ్రం చేయించడమైనది.ఇది కేవలం ఈ ఒక్క సంవత్సరం సమస్య కాదు.వర్షాలు కురిసిన ప్రతిసారి విద్యార్థులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.అంతేకాదు జూలై మొదలు ఫిబ్రవరి వరకు డైనింగ్ హాల్, జిమ్ లో నిరంతరం ఊట నీటివలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు.బిల్డింగ్ నిర్మాణం సరిగా లేకపోవడం వలన విద్యార్థులు నిదురించే గదుల్లోకి వర్షపు నీరు రావడం సర్వసాధారణం. భవన యజమానికి పలుమార్లు ఈ సమస్యల గురించి పలుమార్లు పిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమేకాక ఇబ్బందులు తొలగించుటకు ఏ చర్యలు తీసుకోలేదు.మరమ్మతులు చేయించలేదనీ విద్యార్థినులు,తల్లిదండ్రులు,సిబ్బంది ముక్త కంఠంతో చెప్పారు.ఈ ఇబ్బందుల వల్లనే ప్రిన్సిపాల్ రాధిక కళాశాలను భద్రతతో కూడిన మెరుగైన సౌకర్యాలున్న వేరొకచోటికి మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు పలుమార్లు సంబంధిత ఉన్నతాధికారులకు విన్నపాలు ఇచ్చారు.తదనుగుణంగా మార్చమని అధికారులు కూడా ఇటీవల ఆదేశాలు ఇచ్చారు.ఈ విషయంలో విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రిన్సిపాల్ తీసుకున్న చొరవ భవన యజమానికి కంటగింపు అయింది.ఏది ఏమైనప్పటికీ విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా కళాశాలను వెంటనే మెరుగైన సౌకర్యాలు కలిగిన మరొక చోటికి తరలించాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేస్తున్నది.

# మంత్రి శ్రీధర్ బాబుతో నెరవేరిన కల

**కాళేశ్వరం టు పల్గుల డబుల్ రోడ్డు కు 22 కోట్ల నిధులు మంజూరు**



**మహాదేవపూర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** గత పాలకుల పది సంవత్సరాల పాలనలో నెరవేరని ఆగ్రామాల ప్రజలకల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతోనే నెరవేరిందని. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి.అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పలుగుల కుంట్లము . మద్దులపల్లి. పూసుకుపల్లి గోదావరి పరవాక ప్రాంతమైన ఇసుక క్వారీలు మంజూరు చేయడంతో ఇసుకలారీల రవాణాతో కాలేశ్వరం నుండి పలుగుల వరకు రోడ్డు పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి పూర్తిగా డామేజ్ కావడం జరిగింది. ఆయా గ్రామాల ప్రజలు అత్యవసర పనుల కోసం మండల కేంద్రానికి రావాలంటే ప్రజలకు బాగా ఇబ్బంది ఏర్పడిందని. ఈ ప్రాంత ప్రజల కోసం అనునిత్యం కష్టపడి అభివృద్ధిచేయడమే లక్ష్యంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు. మహాదేవపూర్ మండలంలో కాలేశ్వరం టు పల్గుల 7 కి.మీ డబుల్ రోడ్డుకు నిర్మాణానికి రూ.22 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసినారని. డబుల్ రోడ్డుకు నిధులు మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్బర్ ఖాన్. మాజీ సింగిల్ విండో చైర్మన్ రావు. మాజీ ఎంపీపీ రాణిబాయి. మాజీ జెడ్పిటిసి గుడాల అరణ. మాజీఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు. ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆయ గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.